بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 05.10.2018 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరులైన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్, హజ్రత్ ఖుదామా బిన్ మజ్ఊన్ రజియల్లాహు అన్హు సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 05.10.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

గత ఖుత్బాలో అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ గురించి ప్రస్తావించుచుంటిని. వారి గురించి మిగిలిన కొన్ని కథనములను ఇప్పుడు ప్రస్తావింతును. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ గురించి పెద్ద వయస్కులైన అనుచరులు ఇట్లనేవారు. అల్లాహ్ తఆలాతో సామీప్యము, సంబంధములో అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ అసాధారణ స్థాయి కలిగివుండిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఏ అనుచరులను ఆదర్శముగా తీసుకోవాలని ప్రత్యేకంగా సూచించేవారో వారిలో హజ్రత్ అబూబకర్, హజ్రత్ ఉమర్‌తో పాటు అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ పేరు కూడ వుండెను. అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ పద్ధతిని గట్టిగా పాటించండని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపేవారు. వారిపై ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు విశిష్ట నమ్మకముండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్‌నకు ప్రత్యేక అభిమానముండెను. నబీ కరీం సహవాసము వలన వారొక నిష్టాపరులు, సత్పురుషులు, ఆరాధాకులుగా మారిరి. ప్రార్థన, నవాఫిల్ పట్ల వారికెంత ఆసక్తి కలిగెననగా అనివార్య నమాజులు, తహజ్జుద్‌తో పాటు చాష్త్ నమాజు కూడ ప్రత్యేకంగా సలుపేవారు. ఇదే విధముగా ప్రతి సోవారము, గురువారము నఫిల్ ఉపవాసముండేవారు. తహజ్జుద్ నమాజు వంటి ప్రార్థనలకు శరీరములో బలహీనత కలుగుచున్నందున నఫిల్ ఉపవాసములు తక్కువ వుంటానని అనేవారు. ఒకసారి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసంగించాలని అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్‌తో అనిరి. వారు అల్లాహ్ తఆలాను ప్రశంసించిన తరువాత కేవలం ఇట్లనిరి. ఓ ప్రజలారా! అల్లాహ్ మన పోషకుడు. పవిత్ర ఖుర్ఆన్ మనకు మార్గదర్శి. ఖానాకాబా మనకు ఖిబ్లా. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మన ప్రవక్త. ఇందుకు బదులుగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇబ్నె మస్ఊద్ చెప్పినది నిజమే. ఇబ్నె మస్ఊద్ ఇష్టపడినదే నా సమాజము కొరకు నాకిష్టము. హజ్రత్ అలీ కూఫాకు వెళ్లిపోయినప్పుడు వారి సమావేశములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ గురించి ప్రస్తావన వచ్చెను. వీరక్కడ ఇంతకు ముందు వుండి వచ్చిరి. ప్రజలు వారిని ప్రశంసించుచు ఇట్లనిరి. ఓ అమీరుల్ ముమినీన్! గొప్ప ప్రవర్తనలు, మృదువుగా బోధించు, ఉత్తమ సహవాసము, సమావేశము ఏర్పాటు చేయుట, దైవభీతి పరంగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్‌ను మించిన వ్యక్తిని మేము చూడలేదు. సమాధానముగా హజ్రత్ అలి ఇట్లనిరి. నేను కూడ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ గురించి ఇటువంటి అభిప్రాయమే కలిగివున్నాను. వాస్తవానికి ఇంతకు మించిన అభిప్రాయము కలిగివున్నాను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ తమ ధార్మిక సోదరుడు హజ్రత్ జుబైర్ బనిల్‌అవ్వామ్‌తో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పరచిన తమ సోదర బంధమును గొప్పగా నెరవేర్చిరి. వారిపై సంపూర్ణ నమ్మకమును ప్రకటించుచు ఇట్లు మరణ వాంగ్మూలము వ్రాయించిరి. నా ఆర్థిక విషయములన్నిటికి పర్యవేక్షకులుగా హజ్రత్ జుబైర్ బనిల్ అవ్వామ్, వారి కుమారులు అబ్దుల్లాహ్ వ్యవహరింతురు. కుటుంబ విషయములలో వారి నిర్ణయములు తప్పక పాటించబడును. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ విధేయత గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని ఒక చోట ఇట్లనిరి. హదీసులలో ఒక సంఘటన ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఒకసారి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశమునకు వచ్చుచుండిరి. ఇంకా వారు వీధిలోనే వుండగా కూర్చొనుమను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము వారి చెవులో పడెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పిలుపును హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ విని అక్కడే కూర్చొని, అంబాడుతు మస్జిద్‌నకు చేరిరి. విధేయత స్ఫూర్తి ప్రపంచములో జాతులను ఎలా విజయవంతము చేసినదో అను ఈ రహస్యమును ఎరుగని ఒక

వ్యక్తి హ౹జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్‌ను ఇట్లు అంబాడుతు చూచి విమర్శించెను. ఇదొక అవివేకమైన విషయము. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశము మస్జిద్‌లోని కోణములలో నిలబడియున్న వారిని కూర్చొమ్మని వుండెను. కాని మీరు వీధిలోనే కూర్చొని అంబాడుతు మస్జిద్‌నకు వచ్చినారు. మస్జిద్‌నకు చేరిన తరువాత మీరు కోర్చోవలెను. వీధిలోనే కూర్చొనడంతో లాభమేమిటి? హ౹జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లు సమాధానమిచ్చిరి. అవును. అలాగే చేయవచ్చును. కాని మస్జిద్‌నకు చేరకముందే నేను చనిపోయినచో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశమును ఆచరించక పోయేవాడిని. ఆచరించకుండా ఒక ఆదేశము మిగిలిపోయేది. ఇంకా హ౹జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. ఈ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ గారి సంఘటనే. హ౹జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక సారి హజ్ రోజులలో పవిత్ర మక్కాలో 4 రకాతులు చదివించిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్ కొరకు వచ్చినప్పుడు అక్కడ 2 రకాతులు చదివించిరి. ఎందుకనగా ప్రయాణికుడు 2 రకాతులు చదవాలను ఆదేశము గలదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను హ౹జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్‌హు మార్చివేసిరని ప్రజలలో అల్లరి ఏర్పడెను. కనుక కొందరు వ్యక్తులు హ౹జ్రత్ ఉస్మాన్ వద్దకు వచ్చి, మీరు 4 రకాతులు ఎందుకు చదివించారని అడిగిరి. హ౹జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. అసలు విషయమేమనగా నేనొక ఉపాయము ఆలోచించితిని. అదేమనగా ఇప్పుడు సుదూర ప్రాంతాల ప్రజలు ముస్లిములైరి. చాలా మంది సుదూర ప్రాంతముల నుండి హజ్ కొరకు వచ్చారు. వారిలో అధికులకు పాత వారి వలె ఇస్లామీయ విషయములు సరిగ్గా తెలియవు. వారిప్పుడు మన కర్మలను మాత్రమే చూస్తారు. మనము ఏమి చేయుచున్నామని వారు గమనిస్తారు. అనగా పాత ముస్లిములమైన మనము ఎలా చేయుచున్నామో చూసి అలాగే వారు కూడ చేయుటకు ప్రయత్నిస్తారు. ఇవే ఇస్లాం ఆదేశములని వారు భావిస్తారు. వీరు మదీనాకు చాలా తక్కువ వస్తారు. వారక్కడ వుండి మన నమాజులను చూచు అవకాశము పొందరు. ఇప్పుడు హజ్ సందర్భమున 2 రకాతులు చదువుచుండగా అనగా తగ్గించుచు చూచి తమ ప్రాంతమునకు చేరిన తరువాత 2 రకాతులు చదువుచుండగా మేము ఖలీఫాను చూచినాము, కనుక ఇదే ఇస్లాం అసలైన ఆదేశమని 2 రకాతులు చదవాలని అందురు. ప్రయాణము వలన 2 రకాతులు చదివినామనే విషయము ప్రజలకు తెలియదు. తద్వారా ఇస్లాంలో విభేదము ఏర్పడును. అనంతరం ప్రజలు మోసపోవుదురు. కనుక వారు నమాజ్ 4 రకాతులని గుర్తుంచుకొనుటకు నేను 4 రకాతులు చదివించాను. నా కొరకు 4 రకాతులు ఎలా ధర్మబద్ధమైనవను విషయమునకు సమాధానమిట్లు గలదు. నేనిక్కడ వివాహము చేసుకున్నాను. భార్య మాతృ భూమి కూడ నా మాతృ భూమే. కనుక నేను ప్రయాణికున్ని కాదు, నేను పూర్తి నమాజ్ చదువవలెనని భావించుచున్నాను. సారాంశమేమనగా 4 రకాతులు చదివేందుకు గల కారణాన్ని హ౹జ్రత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్‌హు వివరించిరి. బయటి నుండి వచ్చిన వారికి ఎలాంటి అపోహ కలుగకుండా ఇస్లాం నిజమైన బోధనను అర్థము చేసుకొనుటలో వారికి ఇబ్బంది కలుగకూడదని చెప్పిరి. వారీ విషయము చాలా సున్నితమైనది. అనుచరులు విని అనేకులు అర్థము చేసుకున్నారు. కొందరు అర్థము చేసుకోకున్నా మౌనము పాటించిరి. కాని కుట్రకు పాల్పడేవారు కొందరు అల్లరి చేసిరి. వీరిలోని కొందరు హ౹జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ వద్దకు వచ్చి ఇట్లనిరి. నేడు జరిగినదేమిటి? రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చేసేవారు నేడు హ౹జ్రత్ ఉస్మాన్ ఏమి చేసినారు? హ౹జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ విని ఇట్లనిరి. కుట్రకు పాల్పడుట మనకు తగదు. ఎందుకనగా వర్తమాన ఖలీఫా ఏదో వివేకముతోనే ఇలా చేసివుంటారు. అది మనకు అర్థము కాలేదు. కనుక మీరు కుట్రకు పాల్పడకండి. హ౹జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఇట్లనిరి. నేను కూడ వారి అనుసరణలో 4 రకాతులే చదివినాను. కాని నమాజ్ తరువాత చేతులు ఎత్తి నేను అల్లాహ్ తఆలాతో ఇట్లు ప్రార్థన చేసినాను. ఈ 4 రకాతులలో మేము రసూలె కరం సల్లల్లాహు అలైహి వసల్లంతో చదివే 2 రకాతులనే ఆమోదించుము. మిగతా 2 రకాతులను నా నమాజ్‌గా భావించకుము. హ౹జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లనిరి. హ౹జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్‌లో నున్న అభిమానము ఎటువంటిది. వారు 4 రకాతులు చదవినారు. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివిన 2 రకాతుల కంటే ఎక్కువ చదివిన రెండు రకాతుల పుణ్యము వారికిష్టము లేకుండెను. అందుకే 2 రకాతులను ఆమోదించుము, 2 రకాతులను ఆమోదించకని ప్రార్థన చేసిరి. అనంతరం హ౹జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లనిరి. ఇందులో ఖిలాఫత్ పట్ల విధేయత గొప్ప ఉదాహరణ కూడ గలదు. హ౹జ్రత్ ఉస్మాన్ ఏ కారణముతో 2 రకాతుల

బదులు 4 రకాతులు చదివినారో వారికి తెలియదు. కాని వారు ఖిలాఫత్ పట్ల విధేయత వహించిరి. అందుకే అనుచరులు నిరక్షరాస్యులైనను ప్రపంచమంతటా విజయ ఢంకా మోగించిరి. ఒకసారి హజ్రత్ ఉమర్ ఒక బృందముతో కలిసిరి. చీకటి వలన బృందములోనున్న వ్యక్తులను చూచుట సాధ్యము కాలేదు. ఈ బృందములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ కూడ వుండిరి. వారెక్కడి నుండి వచ్చినారో బృందము వారితో అడగాలని హజ్రత్ ఉమర్ ఒక వ్యక్తిని పంపిరి. ఆ వ్యక్తి అడగగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ فَجِّ الْعَمِيْقِ దూర ప్రాంతము నుండి వచ్చామని సమాధానమిచ్చిరి. ఎక్కడికి వెళ్లుచున్నారో అని అతడగిగెను. వారు بَيْتِ الْعَتِيْقِ అనగా ఖానా కాబాకు వెళ్లుచున్నానని బుదులిచ్చిరి. వీరిలో ఎవరైనా విద్వావంతులున్నారా అని హజ్రత్ ఉమర్ అడిగిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అన్నిటికంటే గొప్ప సూక్తి ఏదో అడిగి తెలుసుకొమ్మని ఒకరితో అనిరి. ఆయతుల్ కుర్సి అని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ సమాధానమిచ్చిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో గొప్ప ఆదేశము గల సూక్తి ఏదని అడిగిరి. اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآئِ ذِی الْقُرْبٰی ۔ అని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ సమాధానిమిచ్చిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అతి సంక్షిప్త సూక్తి ఏదని హజ్రత్ ఉమర్ అడిగిరి. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ فَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ خَيْرًا يَّرَهٗ وَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ ۔ అని సమాధానమిచ్చిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అతి భయంకరమైన సూక్తి ఏదని అడిగిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ لَيْسَ بِاَمَانِيِّكُمْ وَلَآ اَمَانِيِّ اَهْلِ الْكِتٰبِ مَنْ يَّعْمَلْ سُوْٓءًا يُّجْزَ بِهٖ وَلَا يَجِدْ لَهٗ مِنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ۔ అని బదులిచ్చిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో ఆశ కలిగించే గొప్ప సూక్తి ఏదని హజ్రత్ ఉమర్ ఫారూఖ్ అడిగిరి. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى اَنْفُسِهِمْ لَا تَقْنَطُوْا مِنْ رَّحْمَةِ اللّٰهِ اِنَّ اللّٰهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا اِنَّهٗ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ۔ అని జవాబిచ్చిరి. మీలో అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ వున్నారా? అని వారినడగమని హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అనిరి. అవును అల్లాహ్ ప్రమాణముగా వారు మాలోనే వున్నారని బృంద సభ్యులు సమాధానమిచ్చిరి. ఈ విషయములను విని మీరు మతపరమైన సమస్యల అవగాహన కలిగివున్నారని హజ్రత్ ఉమర్ పొగిడిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ గురువారము ఉపదేశమిచ్చేవారు. మామూలుగా సాయంత్రం నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులలో ఒక హదీసు వినిపించేవారు. హదీసులు బోధించేటప్పుడు ప్రవక్త పట్ల వారి ఆసక్తి, అభిమానము, ఉత్సాహము చూడచక్కగా వుండేది. వారి శిశువుడు మస్రూఖ్ ఇట్లనిరి. ఒక రోజు వారు మాకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ వినిపించుచుండగా سَمِعْتُ رَسُوْلَ اللّٰهِ అను పదములకు చేరిరి. అనగా నేను అల్లాహ్ ప్రవక్తతో విన్నాను. అప్పుడు భయముతో వారి శరీరము కంపించెను. తుదకు వారి దుస్తుల నుండి శరీరము కంపించుచున్నట్లు కనిపించెను. దేవునితో ఎంతగా భయపడేవారనగా వారిట్లనేవారు. మరణించిన తరువాత బ్రతికించకపోవడమే మంచిది, తద్వారా నేను గణన నుండి తప్పించుకొందును. హజ్రత్ అబ్దుల్లాహ్ ఇట్లనిరి. ఒక సారి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ అనారోగ్యానికి గురైనప్పుడు తీవ్ర ఆందోళన చెందిరి. ఈ వ్యాధిలో మీరు ఇబ్బంది పడుచున్న విధముగా మిమ్ములను ఏ వ్యాధిలో చూడలేదని మేము అడిగితిమి. అప్పుడు వారిట్లనిరి. ఈ వ్యాధి అకస్మాత్తుగా నాకు సోకినది. నేనింకా నన్ను పరలోక ప్రయాణమునకు సిద్ధంగా వున్నట్లు భావించడం లేదు అందుకే ఆందోళన చెందుచున్నాను. తన మరణమును ప్రస్తావించుచు ఇట్లనిరి. ఆ రోజు నా కొరకు సులభముగా వుండదు. అందుకే చనిపోయిన తరువాత బ్రతికించకూడదని నేను కోరుచున్నాను. వారిట్లు మరణ వాంగ్మూలిచ్చిరి. నా కఫన్ (శవ వస్త్రములు) సాదాగా వుండవలెను. మరణించిన తరువాత హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ సమాధి ప్రక్కన సమాధి చేయవలెను. హజ్రత్ ఉస్మాన్ వారి అంతయక్రియ ప్రార్థన చదివించిరి. జన్నతుల్ బఖీలో వారు సమాధి చేయబడిరి.

రెండవ అనుచరులు హజ్రత్ ఖుదామ బిన్ మజ్ఊన్ గురించి ఇప్పుడు ప్రస్తావింతును. హజ్రత్ ఖుదామ బిన్ మజ్ఊన్ హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ సోదరులు. హజ్రత్ ఉమర్ సోదరి హజ్రత్ సఫ్యాను వీరు వివాహమాడిరి. ఇస్లాంను స్వీకరించినప్పుడు వీరి వయసు 19 సం॥లుండెను. అనగా నవయవ్వనములోనే వీరు ఇస్లాంలో ప్రవేశించిరి. మదీనాకు వలస వెళ్ళేటప్పుడు వీరి వంశము మొత్తం మక్కాలో తమ గృహములను ఖాళీగా వదిలి మదీనా వెళ్ళిపోయెను. మదీనాలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్లానీ ఈ కుటుంబమును తమ అతిథిగా చేర్చుకొనిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి మదీనా ప్రస్థానము చేసినప్పుడు హజ్రత్ ఖుదామ, వారి సోదరులకు శాశ్వత నివాసము కొరకు కొంత స్థలము కేటాయించిరి. హజ్రత్ ఖుదామ బిన్ మజ్ఊన్ ఆరంభములోనే ఇస్లాంను స్వీకరించినవారిలో

ఒకరు. రెండు వలసలు అనగా ఎబిసీనియా వలస, మదీనా వలసలో వారు పాల్గొన్నారు. బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను అనుగ్రహము పొందిరి. హ్రజత్ ఖుదామ 36 హిజ్రి సం॥లో 68 సం॥ల వయసులో మృతి చెందిరి. ఈ ధర్మ అవగాహన, పరిజ్ఞానము, విధేయత, విశ్వసనీయతకు నిజమైన నిర్వచనములు, ప్రవక్తతో అభిమానములో గొప్ప ప్రమాణము గల ఈ అనుచరుల అడుగుజాడలలో నడుచుటకు, వారిని ఆచరించుటకు, అన్ని రకాల మోసముల నుండి దూరముండుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు కూడ చదివింతును. మొదటిది మహ్మూద్ అహ్మద్ భట్టి కరాచి గారి సతీమణి అమ్తుల్ హఫీజ్ భట్టి గారిది. వీరు సుదీర్ఘ కాలము వరకు సదర్ లజ్న ఇమాయిల్లాహ్ జిల్లా కరాచిగా సేవలందించారు. 27 సెప్టెంబర్ తేదీన 93 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون۔ వీరి తండ్రి పేరు డా॥ గులాం అలీ. వీరి తండ్రి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు. 1936 నుండి ఖాదియాన్‌లోని ఆధ్యాత్మిక వాతావరణములో యుండిరి. 1948లో వివాహము తరువాత కరాచి రాగానే లజ్న ఇమాఇల్లాహ్ కరాచిలో సేవలందిచండం మొదలు పెట్టిరి. 1972 సం॥లో సింధ్ విశ్వవిద్యాలయము నుండి ఎమ్.ఏ.అరబి పట్టా పొందిరి. తహ్రీకె జదీద్ ఐదు వేల చందాదారులలో వీరొకరు. అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించి, వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి అడుగుజాడలపై నడుచుకటు వీరి సంతానమును అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

రెండవ పరోక్ష అంత్యక్రియ ప్రార్థన అద్నాన్ వీనన్ బ్రూక్ గారిది. వీరు బెల్జియంలో జాతీయ ఉమూరె ఖార్జ కార్యదర్శిగా వుండిరి. 29 సెప్టెంబర్ తేదీన మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون۔ వీరి తండ్రి రిజ్వాన్ వేనన్ బ్రూక్ బెల్జియంలో మొదటి బెల్జ్ అహ్మదీగా 60వ దశకంలో బైఅత్ చేసిరి. అద్నాన్ గారు స్వయముగా పరిశోధించి 1994 సం॥లో బైఅత్ చేసిరి. 1998 సం॥లో ఒక సారి బెల్జియంలో ప్రచార సభ నిర్వహించగా హ్రజత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె వీరి గురించి ప్రస్తావించుచు సభికులతో ఇట్లనిరి. నా వద్ద ఒక గొప్ప అనువాదకుడు గలడు. ఇతడు ఆంగ్లము నుండి ఫ్రెంచ్ మరియు డచ్ భాషలలో కూడ అనువాదము చేయగలడు. అద్నాన్ గారి తల్లి ఇట్లనిరి. వీరి తండ్రికి ప్రాపంచిక విషయములలో ఎలాంటి ఆసక్తి లేకుండెను. ఇదే విధముగా నా కుమారుడు అద్నాన్ కూడ తండ్రి అడుగుజాడలలో నడిచెను. నమాజ్ క్రమం తప్పకుండా సలుపువాడు. జమాఅత్ సేవకుడు. ఖిలాఫత్ పట్ల విశ్వసనీయుడు. ఖుత్బా జుమా ప్రతి వారము స్వయముగా వినువాడు, తమ పిల్లలకు వినిపించేవాడు. వారు జమాఅత్ సేవకు అనుక్షణం సిద్ధముగా యుండేవారు. ఖిలాఫత్ పట్ల వారికి ప్రగాఢ సంబంధముండెను. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచి, క్షమించి, కరుణించుగాక! ఇటువంటి త్యాగమూర్తులను జమాఅత్‌నకు అందించుగాక! ఒక భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వీరి వెనుక వున్నారు. అల్లాహ్ తఆలా వారిని కూడ ధర్మముపై నిలకడగా వుంచుగాక! విశ్వాసములో గట్టితనము ప్రసాదించుగాక! తమ తండ్రి అడుగుజాడలలో నడుచటకు అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................